

తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 5 జనవరి 2026 పేజీలు 8


## రెండేళ్లలో నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

### రైతులకు ఎకరానికి 20 లక్షల చొప్పున నష్టపరిహారం -మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ రెండేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర మత్స్య పరిశ్రమ క్రీడలు యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఆదివారం భూ నిర్వాసితులకు పరిహార చెక్కులను నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు ఈ ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన అన్నీ పార్టీ లకు, ప్రతీ ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు. ప్రాజెక్ట్ కోసం భూమి ఇచ్చిన రైతుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశ చరిత్ర లో ఏ ప్రాజెక్ట్ కు కూడా ఇంత నష్ట పరిహారం ఇవ్వలే దని అన్నారు. నారాయణపేట ప్రాంతమంతా వర్షాధారిత ప్రాంతం అని ఇక్కడ ప్రాజెక్ట్ కట్టాల్సిన ఆవిష్యకత ఎంతైె నా ఉందన్నారు. దానికి మక్తల్- నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక్కటే శరణ్యమ న్నారు. సీఎం మన ప్రాంతం బిడ్డ కాబట్టే భూనిర్వా సితులకు 14 లక్షల నుండి 6 లక్షలకు పెంచి 20 లక్షల నష్ట పరిహారం వచ్చిందని తెలి పారు. ఎకరానికి ఆరు లక్షలు పెంచేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టప డ్డానని తెలిపారు. నాకు ఏమి ఇవ్వకున్నా రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి అని సీఎం దగ్గర ప్రాధేయ పడ్డానని వివరించారు. 4500 కోట్ల తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్ట్ ను రెండే ళ్లలో పూర్తి చేయాలనే సంక ల్పం తో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నాడని తెలి పారు. జీవో 333 మిగతా ప్రాంత రైతులకు వరప్ర దాయిని అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులు డబ్బు లు వృధా చేయకుండా మళ్ళీ భూమి కొనుక్కోండని వారికి సలహా ఇచ్చారు. గతంలో లాగా కాకుండా ఇప్పుడు డబ్బులు ఇచ్చాకే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం 30 కు.మోటార్ల ల దూరం లో ఉన్న కృష్ణా నది నుండి నీళ్ల ను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా కమిషన్ల కోసం 330 కి.మీటర్ల దూరం తిప్పి నీళ్లను తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శిం చారు. ఆంధ్రా లో సర్ ఆర్డర్ కాటన్ లాగా మక్తల్ -నారా యణపేట- కొడంగల్ ప్రాజె క్టుతో రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రాంతం లో నిలిచి పోతార నియన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేసిన నేను భూ నిర్వాసితులకు చెక్కులు ఇచ్చే గొప్ప అవకాశం దక్కిం దని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరి వేస్తే సిరి అని నిరూపించా మన్నారు. ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, వరి కి గిట్టు బాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈ జిల్లాలో ప్రతి గ్రామానికి బీ.టీ రోడ్డు వేయించే బాధ్యత నాదని తెలిపారు. 210 కోట్ల తో మక్తల్ - నారాయణపేట 4 లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి,సంక్షమం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,ఆర్. డి. ఓ రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల జీవితంలో వెలుగులు నింపిన

### - మహనీయుడు లూయిస్ బ్రెయిలీ



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డ లోని శిశు గృహ లో లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతి వేడుకల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షమ శాఖ అధికారిని జరీనా బేగం తో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశార న్నారు. దివ్యాంగులు సమావేశంలో సలహాలు,సూచనలు,ఇబ్బందులను ప్రస్తావనకు తీసుకువచ్చారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రతి నెల మొదటి బుధవారం దివ్యాంగులు,సీనియర్ సిటిజన్ లకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారంకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ సంక్షమ అధికారిణి జరీనా బేగం, అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు,డాక్టర్ రమ్య, దివ్యాంగులు,వయో వృద్ధులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసిన

### - దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర సూర్య న్యూస్** : దేవరకద్ర నియోజకవర్గం : దేవరకద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి నేడు ఆయకట్టుకు యాసంగి పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూధన్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో 5 విడతలుగా సాగునీటిని విడుదల చేస్తున్నామని, అందులో భాగంగా నేడు తొలివిడతగా నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు, 2013లో జూరాల సోర్స్ గా పాలమూరు ప్రాజెక్టు కట్టాలని ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్ణయం తీసుకున్నారని, సోర్స్ జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టిఎంసిలు తరలించే అవకాశం ఉండేదని, జూరాల నుంచి అయితే 60 రోజుల్లో 121 టిఎంసిలు తీసుకునే వాళ్లమని, సోర్స్ ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చటం వల్ల 68 టిఎంసిల స్థాయికి పడిపోయిందని, కమీషన్ల కోసం ప్లేస్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంకు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పిల్లలమర్రి బాలోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

- నేడు, రేపు 4వ పిల్లల జాతర
- తరలి రానున్న విద్యార్థులు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**పాలమూరు సూర్య న్యూస్:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని పెద్దలు చెప్పారు. బాలల ఉజ్వల భవిష్యత్తుకు చదువుతో పాటు ఆటో పాటల్లో ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని,బాలల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన వనరులు వసతులు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు ప్రభుత్వాలు, విద్యాసంస్థలు కృషి చేయాల్సిన అవసరాన్ని పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి ఏటా పిల్లలమర్రి బాలోత్సవం పేరుతో బాలలందరికి వేదిక ఏర్పాటు చేసి పిల్లల జాతర నిర్వహిస్తుంది. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విస్తృత ప్రచారం నిర్వహించి బాలల్లోని నైపుణ్యాలను వెలికి తీసే ప్రయత్నం చేస్తుంది. అకాడమిక్ అంశాలతో పాటు సాంస్కృతిక, సామాజిక అంశాల పట్ల పోటీలు నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుతుంది. ప్రతిభ ఆధారంగా బహుమతులు, జ్ఞాపికలు అందజేయడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహిస్తుంది. పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ చేపడుతున్న కార్యక్రమం పట్ల విద్యావేత్తలు, మేధావులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి బృందావన్ గార్డెన్ లో నేడు రేపు రెండు రోజులపాటు జరగనున్న కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించనున్నారు. కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్, డాక్టర్ ప్రతిభ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీరాంజనేయులు, కోశాధికారి ప్రమోద్ కుమార్ తో పాటు కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు దగ్గరుండి బాలోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. 36 అంశాల్లో, వంద పాఠశాలలనుండి 2000 మందికిపైగా విద్యార్థులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
5 జనవరి 2026

## అంతరాష్ట్ర రహదారిపై బీజేపీ వంట-వార్పు నిరసన

**- 15 ఏళ్లుగా నరకప్రాయంగా మారిన అయిజ**

**- మేడికొండ రహదారి అంటూ తెలంగాణ ప్రభుత్వం పై విరుచుకుపడ్డ బీజేపీ నేత రామచంద్రారెడ్డి ధ్వజం**







**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని తుపత్రాలఉమేడికొండ అంతరాష్ట్ర రహదారి అభివృద్ధిలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం అయిజ పట్టణ అధ్యక్షులు “కంపాటి భగత్ రెడ్డి” ఆధ్వర్యంలో పోలోని వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డుపైనే వంట-వార్పు కార్యక్రమం నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు, రైతులు, విద్యార్థులు అధ్వాన్నపు రోడ్ల కారణంగా నరకయాత్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. నన్ను గెలిపిస్తే తక్షణమే ఈ రోడ్డు పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారని, కానీ గెలిచిన తర్వాత ప్రజలను గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఘోర నిర్లక్ష్యం ఈ రహదారి అయిజ నుంచి మంత్రాలయం, ఉరుకుంద, ఆదోని, బళ్ళారి, బెంగళూరు వంటి కీలక ప్రాంతాలను కలిపే ప్రధాన అంతరాష్ట్ర మార్గం. ఇంత ప్రాముఖ్యత ఉన్నా బ్రిడ్జిలు, రోడ్లు నిర్మించకపోవడం ప్రభుత్వ అసమర్థతేc అని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వం మేల్కొని రోడ్డు మరియు బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని, లేనిపక్షంలో సమస్య పరిష్కారమయ్యే వరకు బీజేపీ తరపున మహా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 2023 ఎమ్మెల్యే అభ్యర్థి బలిగేర శివారెడ్డి, సిటీజన్ ఫోరమ్ అధ్యక్షులు సి. ఆంజనేయులు, చక్రవర్తి స్వామి, అశోక్ స్వామి, ప్రదీప్ స్వామి, లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వెంకటేష్, తూముకుంట అంజి, సోమేష్, పులికల్ రాజశేఖర్, తెలుగు నర్సింహా, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు. పరామర్శించి ఆర్థిక సాయం అందజేత.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** పేదరికం, అనారోగ్యం కలిసి కుటుంబాన్ని కబళించిన వేళ మానవత్వమే దైవంగా మారిన ఘటన ఇది. పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మారేడుమాన్ దీన్నే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చెటమోని బాలచంద్రయ్య కుటుంబాన్ని మండల మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్పందించిన వారు, ఆ కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం నింపేలా రూ.26,500 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఇది పెద్ద అండగా నిలిచింది.ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు,చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా మానవతా దృక్పథంతో సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జూపల్లి కృష్ణారావు గారి ప్రధాన అనుచరులు మేకల చంద్రయ్య యాదవ్ యువ సైన్యం తమ సేవా మనసును చాటుకుంది. ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన వారిలో మేకల చంద్రయ్య యాదవ్ , పెబ్బేటి రాజేశ్వరి మోహన్ గ్రామ మాజీ సర్పంచ్ అరవింద్, మాజీ ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, మెంబర్లు మేకల సుల్తానమ్మ కృష్ణయ్య, బోదాస్ నిరంజన్, భయ్యా ఆంజనేయులు, దాసర్ల సంతోషిని శివుడు ఉన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి చిన్న బాలయ్య, గాల్ రెడ్డి, మేకల సుధాకర్, గోపయ్యతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి బాధిత కుటుంబ సభ్యులు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మా బాధను అర్థం చేసుకుని, మనోధైర్యం ఇచ్చిన ఈ సహాయం మాకు జీవితాంతం గుర్తుండిపోతుంది అంటూ వారు భావోద్వేగంగా స్పందించారు. మానవతా విలువలు ఇంకా బ్రతికే ఉన్నాయనడానికి ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

## స్థానిక సంస్థలలో గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం

**- పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్**





**దేవరకద్ర సూర్య న్యూస్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కావేరి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థలలో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మేదరి మహేంద్ర కులానికి చెందిన ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమం మరియు ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుర్రీ గల శ్రీనివాస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ .రాష్ట్ర కోశాధికారి పాత కోటి ఉమా శ్రీనివాస్ .రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమాకాంత్ .రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్థానిక సంస్థలలో మేదరి మహేంద్ర కులానికి చెందిన అభ్యర్థులు విజయం సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో కూడా సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మేదరి మహిళా విభాగానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం ఎప్పుడో



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం ఎప్పుడో నంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారు, రూ. 1.60 కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ఏడాదికాలంగా ప్రారంభానికి నోసుకోవడం లేదు, ఇటీవల జిల్లా కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వివిధ సందర్భాల్లో సందర్శించినప్పుడు ప్రజలు ఆరోగ్య కేంద్రం పనితీరు పట్ల విమర్శలు గుప్పించారు, తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు, కలెక్టర్ ఎమ్మెల్యే సైతం వైద్య సిబ్బంది నిర్లక్ష్యం పట్ల విస్మయం వ్యక్తం చేశారు వైద్యాధికారి సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచనలు చేశారు, అదేవిధంగా ఎమ్మెల్యే స్పందించి రూ. 10 లక్షలు మంజూరు చేసి గేటు నుంచి ఆవరణలోకి సీసీ రోడ్డు నిర్మాణం చేయించారు, నూతనంగా గేటు ఏర్పాటు కూడా చేపట్టారు, ఇప్పటికైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి వైద్య సిబ్బంది, మందులు, ఫర్నిచర్ కొరత తీర్చాలని ప్రజలు కోరుతున్నారు, వైద్య సిబ్బంది రోగుల పట్ల దురుసుగా మాట్లాడడం మానుకోవాలని కోరుతున్నారు, 24 గంటలు వైద్య సేవలు అందించే ఇక్కడి ఆరోగ్య కేంద్రం లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించి రోగులకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు ఎంపీడీవో ప్రాంగణంలో ఎంపీడీవో శ్రీపాద్ మరియు ఎంఈఓ బాలరాజు గారు మరియు జిహెచ్ఎం భాస్కర్ సింగ్ గార్ల చేతుల మీదుగా తప స్ cనూతన సంవత్సర క్యాలెండర్-2026 ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు కృష్ణ పాల్గొని ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడడం జరిగింది. 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు చెట్టు నుంచి మినహాయించాలి. డి ఎ మరియు పిఆర్సి లను వెంటనే అమలు చేయాలని కోరడం జరిగింది.ప్రధానమైనటువంటి సమస్య సిపిఎస్ ను తొలగించి ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి గారు, రామనశ్విని, శేఖర్, వెంకటయ్య, మల్లేష్, భాస్కర్ నారాయణ, శాంతన్న, సత్యనారాయణ, అనిల్ రెడ్డి, ఒగ్గు రమేష్, సి అర్ పి శ్రీను, ఆత్మకూరు అధ్యక్షులు ఉమాశంకర్, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## మద్రాస్ ఐఐటీ ఎగ్జిబిషన్ లో కోస్గి విద్యార్థులు..



**కోస్గి సూర్య న్యూస్:** ప్రతిష్టాత్మక మద్రాస్ ఐఐటి లో ఈనెల 2న నిర్వహించిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ లో కోస్గి పట్టణానికి చెందిన వేదా హై స్కూల్ నుండి సుమారు 50 మంది విద్యార్థులు వెళ్లి సందర్శించడం జరిగిందని ప్రిన్సిపాల్ రాకేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఐఐటి విద్యార్థులు ఆవిష్కరించబడిన అనేక రకాల వైజ్ఞానిక సంబంధిత విషయాలను విద్యార్థులు అక్కడ ప్రదర్శనలో ఉన్నటువంటి ప్రముఖులచే తెలుసుకోవడం జరిగిందని అన్నారు. నూతన ఆవిష్కరణలకు సంబంధించిన విషయాలు విద్యార్థులకు వారు వివరించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులకు అవసరమైన విజ్ఞానాన్ని అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్ ఉపాధ్యాయులు శిరీష, సన, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటుచేసిన సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం సర్పంచ్ కర్రోళ్ల స్వప్న వీధిలైట్లను ఏర్పాటు చేయించారు వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించి వీధిలైట్లను ఏర్పాటు చేసింది.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు గద్వాల రవాణా శాఖ ఇన్ స్పెక్టర్ రమేష్



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** వాహనాలు చోధకులు మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని గద్వాల రవాణా శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖపూర్ టోల్ ప్లాజా దగ్గర 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా నాలుగవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతీయ రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెంట్ ధరించాలని, అతివేగం తో ప్రయాణించవద్దని , అధిక లోడ్ వేయవద్దని సూచించారు. రోడ్ భద్రతా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహణ ఉండాలని, ఇతరులకు అవగాహణ చేయాలని కోరారు. ప్రమాదాలకు సంభందించిన వీడియో లు ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఆ తర్వాత కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రమాదాల నివారణకు వాహన దారులచేచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్య క్రమంలో రవాణా శాఖ సిబ్బంది, షిఫ్ట్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## హాక రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ హాకా రైతు సేవ కేంద్రమును ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్రమును ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాకా రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనములు విక్రయించేటట్లు చూడాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం సంస్థాన దిశులు శ్రీరామ్ భూపాల్ మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ కురుమూర్తి సర్పంచ్ కురుమన్న మద్దూర్ సర్పంచ్ దామోదర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు మాసన్న లక్ష్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లలితమ్మ సేవలు చిరస్మరణీయం
# బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటీ తొలి మహిళా ,బిజెపి మొదటి చైర్మన్ లలితా నాగురావు నామాజీ పట్టణ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతాంగ్ పాండు రెడ్డి అన్నారు.ఆదివారం లలితమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతు పట్టణానికి తొలి మహిళా బిజెపి చైర్మన్ ఆమె పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు నేటికీ కనబడుతున్నాయి అని అన్నారు.ఆమె హయాంలో వీధి వీధికి అంతర్గత శాబాద్ ఫ్లోరింగ్ రోడ్లు,మహిళకు కమ్యూనిటీ హాళ్లు,కుట్టు మిషన్ కేంద్రాలు,కమ్యూనిటీ మరుగు దొడ్లు,అప్పట్లోనే పట్టణంలో విధి విధికి బోర్లు వేసి రోజు రెండు పూటలా తాగు నీరు అందించారని అన్నారు.లలితమ్మ సేవలు పట్టణ ప్రగతికి ఆదర్శంగా నిలిచాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మ శ్యామ్ సుందర్,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా నాయకులు రఘు రామయ్య గౌడ్,మిర్చి దర్శకుడు,శ్యామ్ సుందర్ గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,ప్రధాన కార్యదర్శులు నక్క సత్య నారాయణ, వడ్డే దత్తు, నాయకులు కే. శ్రీనివాస్, మోగులప్ప, సాదిక్,తాజొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# పోమాల అభివృద్ధికి సర్పంచ్ కృషి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పోమాల గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ సర్పంచ్ కవిత నరేష్ పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని వీధి దీపాల ఏర్పాటు,గ్రామం నుండి మండల కేంద్రాన్ని,కొల్లూరు కలిపే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న కంపచెట్లను డోజర్ సాయంతో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు,గ్రామ పెద్దలు సదాశివరెడ్డి,నాయకులు యాదయ్య, శ్రీశైలం, ప్రవీణ్ కుమార్, రాములు, ప్రభాకర్, శివ, మల్లేష్ గౌడ్, వినయ్, అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 58



# ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి

**ఐజ సూర్య న్యూస్ :** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ని ఆర్డీఎస్ మాజీ చైర్మన్ జి. సీతారాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తనగల సంఘ కాపరి రెవ. పి. సతీష్ కుమార్ కి గత సంవత్సరంలో ప్రభుత్వ మ్యారేజ్ లైసెన్స్ వచ్చిన సందర్భంగా, ఈ విషయాన్ని సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సతీష్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సంపత్ కుమార్ కి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డితో పాటు తనగల సంఘ కాపరి రెవ. పి. సతీష్ కుమార్, పి. భాగ్యమ్మ మరియు పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలపై వారు చర్చించుకున్నారు.



# బోలోరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి...

**మక్తల్ సూర్య న్యూస్ :** ద్విచక్ర వాహనాన్ని బోలోరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని సత్యారం గ్రామానికి చెందిన పాషా (22) ఆదివారం ఉదయం చికెన్ వ్యాపారానికి అవసరమైన కోళ్ల కోసం ద్విచక్ర వాహనంపై మక్తల్ కు వస్తుండగా మక్తల్ నుంచి సిమెంటు లోడుతో ఆత్మకూరు వైపు వెళ్తున్న బోలోరో భూత్పూర్ గ్రామ పరిసరాల్లోని రిజర్వాయర్ దిగువ డ్యాం క్రాసింగ్ వద్ద వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాషాకు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన బోలోరో వాహనదారుడు గాయపడిన వ్యక్తిని పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మ రెడ్డి తెలిపారు.



# కొత్తకోట లో యూరియా అమ్మకాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

## ఎకరానికి ఒక్క బ్యాగ్ మాత్రమే విక్రయించాలి. రైతులకు భరోసా ఇచ్చిన ణాూా, మండల వ్యవసాయ అధికారి

**కొత్తకోట, సూర్య న్యూస్ :** కొత్తకోట మండలంలో యూరియా అమ్మకాలపై ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయ అధికారి (ణాూా) తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు ణాూా , మండల వ్యవసాయ అధికారి కలిసి కొత్తకోటలోని ా్రాూజూ, ూాజూా మరియు ూా ూాఖ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా యూరియా అమ్మకాలు, అమ్మకాల రిజిస్టర్ నిర్వహణ, రైతుల కోసం ఏర్పాటు చేసిన షామియానాల ఏర్పాట్లను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎకరానికి ఒక బ్యాగ్ యూరియా మాత్రమే రైతులకు విక్రయించాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికంగా యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం యూరియా కోసం కేంద్రాలకు వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడిన అధికారులు, ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు తగినంత యూరియా స్టాక్ ప్రభుత్వ కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ఎలాంటి కొరత లేదని, రైతులు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. యూరియా పంపిణీలో పారదర్శకత పాటించాలని, ప్రతి రైతు పేరు, భూమి వివరాలు అమ్మకాల రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రైతులు మ ం ధ్య వ ర్తు ల న ు ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కేంద్రాల నుంచే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ తనిఖీలతో యూరియా విక్రయాల్లో క్రమశిక్షణ ఏర్పడుతుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.





# విజయవంతమైన కంటి శిబిరం..

**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు ప్రిన్సిపల్ గజానంద్ తెలిపారు. కంటి చికిత్స శిబిరం మూడో రోజులో భాగంగా ఆదివారం నిర్వహించిన శిబిరానికి సుమారు 150 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా వారిలో 27 మందికి కంటి శుక్లాల లోపాలను గుర్తించినట్లు వారు తెలిపారు. వీరికి ఆపరేషన్ల నిమిత్తం చెన్నైలోని శంకర్ నేత్రాలయ ఆసుపత్రికి సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. శాంతినికేతన్ మరియు శంకర్ నేత్రాలయ చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారు.ఈసందర్భంగా గజానందు మాట్లాడుతూ నయనం ప్రదానం అనే సూక్తిని అందరూ ఆచరిస్తూ కంటి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మరికొన్ని రోజులపాటు కంటి చికిత్స శిబిరం కొనసాగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శంకర్ నేత్రాలయా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్జీవోస్ ఫోరం కమిటీ ఎన్నిక






**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ ఇంటర్ నాన్ టీచింగ్ ఎన్జీవోస్ ఫోరం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో హాలులో జరిగిన ఎన్నికల్లో ఎన్జీవోస్ అధ్యక్షులుగా ఎస్ శ్యామ్ కార్యదర్శిగా ఎండి గౌస్ బాషా అసోసియేట్ అధ్యక్షులుగా నాగరాజు తోపాటు మొత్తం 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎండి నయుముద్దీన్, సహాయ కార్యదర్శిగా సుభదా, కోశాధికారిగా ఎండి కాజా నైజాముద్దీన్, ఆర్గనైజ్ కార్యదర్శిగా ఎండి అహ్మద్ అలీ, ఈసీ మెంబర్ గా ఎండి నవీన్, టి సత్యమ్మ ఎన్నికయ్యారు. టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు రాజీవ్ రెడ్డి చంద్ర నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కోశాధికారి డాక్టర్ కృష్ణమోహన్ , రాష్ట్ర ఈసీ మెంబర్ దేశాయి నందకిషోర్ నిర్వాహనలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నూతనంగా ఎన్నికైన ఎన్జీవోస్ కమిటీ ప్రతినిధులను అభినందించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై పనిచేయాలని, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారం కోసం కమిటీ పనిచేయాలని వారు సూచించారు.

# వెనిజులా అధ్యక్షని కిడ్నాప్ పై మోడీ వైఖరి తెలియజేయాలి.

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వెనిజులా అధ్యక్షులు మధురో ను అమెరికా అధ్యక్షుడు ట్రంపు అపహరించి నిర్బంధించటాన్ని సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ వెనిజులా సహజ సంపద ఆయిల్ నిక్షపాలు బంగారు గనులపై కన్నేసిన ట్రంపు వెనిజులా అధ్యక్ష భవనం పై దాడి చేసి ఆ దేశ సైనికులను 30 మందిని చంపి వెనిజులా అధ్యక్షులు మధురూరో అతని భార్యను కిడ్నాప్ చేసి అపహరించు కెళ్ళి నిర్బంధించడం అమానవీయ దృశ్చర్యాన్ని అన్నారు, అమెరికా ఇతర దేశాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా దాడులకు పాల్పడుతున్నదని విప్లవక్కర దేశాలైనటువంటి దేశాలు ట్రంపు చర్యలను వ్యతిరేకిస్తున్నాయని ఇలాంటి సందర్భంలో సామ్రాజ్యవాద దేశాలకు అమెరికాకు జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తూ మోడీ నోరు మెదపడం లేదని వెనిజులా అధ్యక్షుడు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజాల పరశు రాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి, పర్వతాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, సిపిఎం నాయకులు బలోసో, కమిటీ జిల్లా కన్వీనర్ టీ చెన్నయ్య,, లక్పతి నాయక్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా విజయమాన్ల రాము నియామకం

**వనపర్తి సూర్య న్యూస్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాగోల్ ఉప కార్యాలయంలో శుక్రవారం నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా విజయమాన్ల రాముని నియమిస్తూ, తెలంగాణ స్టేట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు అధికారిక అపాయింట్మెంట్ లెటర్ అందజేశారు.ఈ సందర్భంగా మొగిలి చంద్రు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ప్రతినిధి నిస్వార్థంగా, ధైర్యంగా పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. వనపర్తి జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై కఠినంగా స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా విజయమాన్ల రాము గారు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ శ్రీ గలపాటి సతీష్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీ ఏల సురేందర్ రెడ్డి, శ్రీ భార్గవ గురుస్వామి, ఉమెన్ వింగ్ జనరల్ సెక్రెటరీ సుమా భార్గవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

### - రాకొండ గ్రామ సర్పంచ్ పెద్ద పుల్లయ్య



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం రాకొండ గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గ్రామ నూతన సర్పంచ్ పెద్ద పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం ఓ సందర్భం మేరకు సర్పంచ్ పెద్ద పుల్లయ్య సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని గల పది వార్డుల్లో మొత్తం అంతర్గత మురుగునీటి కాలువ ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు.సర్పంచ్ గా గెలిచిన మొదట్లోనే గ్రామంలో పరిశుభ్రత వీధిలైట్లు ఏర్పాటు కు మొదటి ప్రాధాన్యత చేసినట్లు తెలిపారు.గ్రామంలో పలుచోట్ల సక్రమంగా లేని విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి త్వరలోనే స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. అబశ్రీశ్రీ. గ్రామపంచాయతీ అన్ని వాడ వాడాలో సిసి రోడ్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానని గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద పుల్లయ్య తెలిపారు.

## స్థానిక ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థులను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని శాసన్‌పల్లి రోడ్డు లక్ష్మి గార్డెన్స్‌లో జిల్లా మున్నూరుకాపు సంఘం కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన మున్నూరుకాపు అభ్యర్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బండి శివరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ప్రధాన కార్యదర్శి సత్యారాఘుపాల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షంచారు. గెలుపొందిన అభ్యర్థులు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి దిశగా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. జొన్నల సుభాష్‌తో పాటు సంఘ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి మున్నూరుకాపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నె స్వామి గృహములో పూజ కార్యక్రమం



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి సన్నిధానానికి చెందిన గురు స్వాముల ఆధ్వర్యంలో కోయిలకొండ మండలంలోని వింజమూరు గ్రామంలో గోటూర్ నర్సిములు కన్నె స్వామి ఇంటిలో అయ్యప్ప స్వామి పూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు.వచ్చిన గురుస్వాములందరికి కుటుంబ సభ్యులంతా శాలువాతో సత్కరించి పాద నమస్కారం చేసి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామి నామం పలికారు.ఇట్టి కార్యక్రమంలో సన్నిధానం అయ్యప్ప గురు స్వామి, బాబు గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక ప్రయోజనాలురైతులు నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి.

### - మరికల్ లో విస్తృతంగా పర్యటించిన సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.



మరికల్ రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్.

**మరికల్ సూర్య న్యూస్:** రైతులు నూతన పద్ధతిలో వ్యవసాయం చేయాలని, పంటల మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్ పీఎండీడీ కే వై సెంట్రల్ జోనల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్. తెలిపారు.రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పీఎండీడీ కే వై కమిటీ సభ్యులతో సమీక్ష చేసిన విషయం విదితమే. రెండో రోజు ఆదివారం సెంట్రల్ జోనల్ అధికారి క్షత్రస్థాయి పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ రైతు శరణప్ప కు చెందిన ఆముదం పంట, టమాట తోటను ఆయన పరిశీలించారు. పంట కోత అయిన తర్వాత గడ్డిని తొలగించేందుకు నిప్పు పెట్టడంతో పొలం నల్లగా మారడం గమనించిన ఆయన పొలాల్లో నిప్పు పెట్టరాదనీ సూచించారు. ఆ ప్రాంత రైతులతో ముఖాముఖి నిర్వహించారు.గత 40 ఏళ్ల క్రితం మన పెద్దలు ఒకే పద్ధతి లో వ్యవసాయం చేసేవారని, అప్పట్లో వ్యవసాయ అధికారులు ఉండేవారు కాదని, అప్పుడు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసేవారని ఆయన తెలిపారు. కాలానుగుణంగా ప్రస్తుతం క్షత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పర్యటించి పంటల మార్పిడి, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని, అందుకు అనుగుణంగా రైతులు క్రాఫ్ డైవర్షన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో కేవలం తినడానికి సరిపడా పంట పండిస్తే చాలు అనే విధంగా వ్యవసాయం చేసే వారని, కానీ ఇప్పుడు ఉత్పత్తి పెంచేలా చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు.మారిన లైఫ్ స్టైల్ తో పాటు మనం మారాలి అన్నారు. ఏటేటా జనాభా పెరుగుతోందని కానీ భూమి పెరగడం లేదు కదా అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉప్పాదకత ను, పశు పాలన, డైరీ ఫామ్ ను పెంచుకోవాలన్నారు.దేశంలోని దాదాపు 700 పైబడి ఉన్న జిల్లాలలో జాతీయ స్థాయిలో సర్వే చేసి వ్యవసాయ ఉత్పాదకత, వ్యవసాయ అనుబంధ రంగాలలో వెనుక బడిన 100 జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో నారాయణ పేట జిల్లాను కూడా ఎంపిక చేశారని, అన్ని శాఖల సహకారంతో ఉత్పత్తినీ పెంచి క్రెడిట్ సౌలభ్యం కల్పించాలన్నదే పథకం ఉద్దేశం అని ఆయన తెలిపారు.అందుకే కేంద్రం నుంచి క్షత్రస్థాయిలో పర్యవేక్షంచేందుకు తాను వచ్చానని సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ స్పష్టం చేశారు.ప్రతిసారి వరి, పత్తి సాగు చేయకుండా ఆముదం, కందులు, కూరగాయలు సాగు చేస్తున్న మరికల్ రైతు శరణప్ప ను ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందించారు.ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా నేలల్లో సారవంతం తగ్గుతుందని, పంటల మార్పిడి అవశ్యకత ఉందన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని ఆయన కోరగా పలువురు రైతులు మరికల్ లో వ్యవసాయ మార్కెట్ యార్డు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని, కోయిల్ సాగర్ కాల్వల నీటిని తమ పంట పొలాలకు మళ్లించాలని,పత్తి కొనుగోలులో ప్రాధాన్యత ఇవ్వాలని,ధాన్యం అరబెట్టేందుకు ఫ్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేయాలని నోడల్ అధికారికి విన్నవించారు. స్పందించిన ఆయన సీసీఐ కేంద్ర మేనేజర్ తో అక్కడి నుంచే ఫోన్ లో మాట్లాడి పత్తి కొనుగోళ్లలో జిల్లా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పత్తి పంట హార్వెస్టింగ్ కోసం కూలీలను నియమించాలని ఓ రైతు కోరగా, అది జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.పీ ఎం డీ డీ కే వై బేస్ లైన్ డాటా ప్రస్తుత స్టేటస్ ప్రకారం కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.అలాగే జిల్లాలో డైరీ ఫామ్ ను, ఫౌల్ట్రీ, గొర్రెల షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి నీ ఆదేశించారు. జిల్లాకు చెందిన రైతుల మొబైల్ ఫోన్లలో వాతావరణ మార్పులు, వ్యవసాయ పంట ఉత్పత్తుల ధరలను తెలిపే యాప్ లను ఏఈఓలు డౌన్ లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం మరికల్ కు చెందిన దండు నారాయణ రెడ్డి కి చెందిన 28 ఎకరాల పొలంలో సాగు చేసిన వరి, శ్రీ గంధం, ఎర్ర చందనం, మామిడి, నిమ్మ తోట, ఫామ్ ఫౌండ్ ను పరిశీలించారు. మండలానికి ఒక పెద్ద రైతు ఇలా మల్టీ పర్పస్ పద్ధతిలో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని, చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆయన అదేశించారు. ఆ తర్వాత మరికల్ సమీపంలోని కన్మనూరు శివారులో గల గౌరు మోహన్ రెడ్డి కి చెందిన పొలంలో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను సెంట్రల్ నోడల్ అధికారి పరిశీలించారు. జిల్లాలోని నర్వ, మరికల్ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు అధికంగా ఉందని హార్టికల్చర్ అధికారి సాయిబాబా తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగును చూసిన సెంట్రల్ నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగతా రైతులు కూడా మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ( ఎఫ్ ఏ సీ) ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్డిఓ మొగులప్ప , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్,డిపివో సుధాకర్ రెడ్డి, తహాసిల్దార్ రామ్ కోటి, గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య, ఉప సర్పంచి ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# వెనుజులా దేశ అధ్యక్షని అరెస్టును ఖండించండి

## - ట్రంపు దిష్టి బొమ్మదగ్ధం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దక్షణ అమెరికా వెనిజులా దేశ సార్వభౌమాదికార నియమాలను ఘోరంగా ఉల్లాంఘిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వెంటనే వెనుజులా దేశం నుండి అమెరికా సైన్యం వెనక్కి వెళ్ళిపోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము బొక్క నర్సింహ పార్టీ జిల్లా నాయకులు ఎం.కాలేశ్వర్ మాట్లాడుతూ.మూడో ప్రపంచ దేశమైన వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను ప్రపంచ దేశాలు ఖండించాలని అన్నారు. వెనుజులా దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడి పై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్య రాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమేనని అన్నారు. వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులే ఇవి అన్నారు. చమురు వంటి సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బి.నరసింహ, డివిజన్ నాయకులు ప్రశాంత్, పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, టౌన్ పార్టీ నాయకులు శివాజీ పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా అధ్యక్షరాలు శారద, జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, మంజుల, సత్తెమ్మ, లక్ష్మి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రాజు, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** పిఆర్టియు తెలంగాణ సంఘ 2026 సంవత్సరము క్యాలెండర్ లను మరియు టేబుల్ క్యాలెండర్ ను ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ఆత్మకూరు నందు ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ,మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా గారు మాట్లాడుతూ ... గౌరవ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతో అసంపూర్తిగా ఉన్న పిఆర్టియు తెలంగాణ సంఘ భవనాన్ని పూర్తి గావించుటకు అవసరమైన నిధులను విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బాదం రాజేంద్రప్రసాద్, ఆత్మకూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. రాఘవేందర్, విజయ్, అమరచింత మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, వెంకటన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొండా సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, ఆత్మకూర్ మండల గౌరవ అధ్యక్షులు పూజారి రాఘవేందర్, అమరచింత మండల గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, అమరచింత మండల అసోసియేట్ అధ్యక్షులు హనుమంతు, సంఘ సీనియర్ కార్యకర్తలు పి. కృష్ణయ్య, శ్రీరామ్ వెంకట సత్యన్న, బాలయ్య, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నెంబర్ల ఆధారంగా ఓటర్ జాబితా రూపకల్పన మున్సిపల్ కమిషనర్ శశిధర్



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఓటరు జాబితా ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం ఇదివరకు ఉన్న ఓటర్ జాబితా లో ఇంటి నెంబర్ ఆధారంగా ఉదాహరణకు 1బి0, 2బి0, మాదిరి వార్డుల వర్గీకరణ, ఓటర్ జాబితా రూపకల్పన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టణంలో చాలామంది ఓటర్లు గతంలో తమ వార్డులో ఉన్న ఓటు మరొక వార్డులో వెళ్లిందని ఆందోళన వ్యక్తపరిచారు. స్పందించిన కమిషనర్ 9వ తేదీ వరకు వ్యక్తిగతంగా ప్రతి ఓటరు అభ్యంతరము, సవరణలకు సంబంధించి దరఖాస్తు చేసుకుంటే చివరి తుది జాబితాలో సవరణ చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఉన్నతాధికారుల సూచన మేరకు ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ వార్డ్ నెంబర్లు కు ఘన సన్మానం



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నంది ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన ముదిరాజ్ సర్పంచ్, వార్డు సభ్యులకు ముదిరాజ్ సంఘం మరికల్ మండల కేంద్రం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పెద్ద విజయ్ కోళ్ల వెంకటేష్ లక్ష్మ ఆంజనేయులు ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులు స్థానిక ఎన్నికలతో పాటు రాబోయే ఎన్నికల్లో కూడా తమ సత్తాను చాటి విజయం సాధించాలని అన్నారు.ముదిరాజులు విద్యా వైద్య రాజకీయం తదితర అంశాలలో ముందుండి విజయం సాధించాలని కోరారు.ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరూ ఐకమత్యంగా కలిసికట్టుగా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల ముదిరాజ్ నాయకులు కానుగంటి నారాయణ.సురిటి చంద్రశేఖర్.పెంట మీది నర్సింలు. పటేన్ శ్రీను. నీరటి నర్సింలు నాయుడు.గౌని శ్రీనివాసులు.పి. రామకృష్ణ.పోలెమెని రమేష్.సురిటి బన్నీ.టైలర్ మొగులప్ప.పి. ఆనంద్ కుమార్.రవికిరణ్.పెంట మీది రాఘవేందర్.గాదం మల్లేష్, తదితర నాయకులు యువకులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక ప్రయోజనాలు

**- రైతులు నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి**
**- సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : రైతులు నూతన పద్ధతిలో వ్యవసాయం చేయాలని, పంటల మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్, పీఎండీడీ కే వై సెంట్రల్ జోనల్ అధికారి రమణ్ కుమార్ రైతులకు సూచించారు. రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్య టనకు వచ్చిన ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పీఎండీడీ కే వై కమిటీ సభ్యులతో సమీక్ష చేసిన విషయం విదితమే. రెండో రోజు ఆదివారం సెంట్రల్ జోనల్ అధికారి క్షత్రస్థాయి పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ రైతు శరణప్ప కు చెందిన ఆముదం పంట, టమాట తోటను ఆయన పరిశీలించారు. పంట కోత అయిన తర్వాత గడ్డిని తొలగించేందుకు నిప్పు పెట్టడంతో పొలం నల్లగా మారడం గమనించిన ఆయన పొలాల్లో నిప్పు పెట్టరాదనీ సూచించారు. ఆ ప్రాంత రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. గత 40 ఏళ్ల క్రితం మన పెద్దలు ఒకే పద్ధతి లో వ్యవసాయం చేసేవారని, అప్పట్లో వ్యవ సాయ అధికారులు ఉండే వారు కాదని, అప్పుడు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసేవారని ఆయన తెలిపా రు. కాలానుగుణంగా ప్రస్తుతం క్షత్రస్థాయిలో వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు పర్యటించి పంటల మార్పిడి, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని, అందుకు అనుగుణంగా రైతులు క్రాఫ్ డైవర్షన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో కేవలం తినడానికి సరిపడా పంట పండిస్తే చాలు అనే విధంగా వ్యవసాయం చేసే వారని, కానీ ఇప్పుడు ఉత్పత్తి పెంచేలా చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. మారిన లైఫ్ స్టైల్ తో పాటు మనం మారాలి అన్నారు. ఏటేటా జనాభా పెరుగుతోందని, కానీ భూమి పెరగడం లేదు కదా అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉప్పాదకత ను, పశు పాలన, డైరీ ఫామ్ ను పెంచుకోవాలన్నారు. దేశంలోని దాదాపు 700 పైబడి ఉన్న జిల్లాలలో జాతీయ స్థాయిలో సర్వే చేసి వ్యవసాయ ఉత్పాదకత, వ్యవసాయ అనుబంధ రంగాలలో వెనుక బడిన 100 జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో నారాయణ పేట జిల్లాను కూడా ఎంపిక చేశారని, అన్ని శాఖల సహకారంతో ఉత్పత్తినీ పెంచి క్రెడిట్ సౌలభ్యం కల్పించాలన్నదే పథకం ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఇదంతా కేవలం అధికారులు కార్యాలయంలో కూర్చుని చేయలేమని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, అందుకే కేంద్రం నుంచి క్షత్రస్థాయిలో పర్యవేక్షం చేందుకు తాను వచ్చానని సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రతిసారి వరి, పత్తి సాగు చేయకుండా ఆముదం, కందులు, కూరగాయలు సాగు చేస్తున్న మరికల్ రైతు శరణప్ప ను ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందిం చారు. ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా నేలల్లో సారవంతం తగ్గుతుందని, పంటల మార్పిడి అవశ్యకత ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని ఆయన కోరగా పలువురు రైతులు మరికల్ లో వ్యవసాయ మార్కెట్ యార్డు, కూరగాయల మార్కె ట్ ఏర్పాటు చేయాలని, కోయిల్ సాగర్ కాల్వల నీటిని తమ పంట పొలాలకు మళ్లిం చాలని,పత్తి కొనుగోలులో ప్రాధాన్యత ఇవ్వాలని,ధాన్యం అరబెట్టేందుకు ఫ్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేయాలని నోడల్ అధికారికి విన్నవిం చారు. స్పందించిన ఆయన సీసీఐ కేంద్ర మేనేజర్ తో అక్కడి నుంచే ఫోన్ లో మాట్లాడి పత్తి కొనుగోళ్లలో జిల్లా రైతులకు మొదటి ప్రాధా న్యత ఇవ్వాలని సూచించా రు. ఉపాధి హామీ పథకంలో పత్తి పంట హార్వెస్టింగ్ కోసం కూలీలను నియమించాలని ఓ రైతు కోరగా, అది జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకో వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పీ ఎం డీ డీ కే వై బేస్ లైన్ డాటా ప్రస్తుత స్టేటస్ ప్రకారం కార్యాచరణ రూపొం దించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో డైరీ ఫామ్ ను, ఫౌల్ట్రీ, గొర్రెల షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి నీ ఆదేశించారు. జిల్లాకు చెందిన రైతుల మొబైల్ ఫోన్లలో వాతావరణ మార్పు లు, వ్యవసాయ పంట ఉత్ప త్తుల ధరలను తెలిపే యాప్ లను ఏఈఓలు డౌన్ లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం మరికల్ కు చెంది న దండు నారాయణ రెడ్డి కి చెందిన 28 ఎకరాల పొలంలో సాగు చేసిన వరి, శ్రీ గంధం, ఎర్ర చందనం, మామిడి, నిమ్మ తోట, ఫామ్ ఫౌండ్ ను పరిశీలించారు. మండలానికి ఒక పెద్ద రైతు ఇలా మల్టీ పర్పస్ పద్ధతిలో వ్యవసా యం చేయాల్సిన అవసరం ఉందని, చేసే విధంగా రైతుల ను ప్రోత్సహించాలని అధికా రులను ఆయన అదేశిం చారు. ఆ తర్వాత మరికల్ సమీపంలోని కన్మనూరు శివారులో గల గౌరు మోహన్ రెడ్డి కి చెందిన పొలంలో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను సెంట్రల్ నోడల్ అధికారి పరిశీలించారు. జిల్లాలోని నర్వ, మరికల్ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు అధి కంగా ఉందని హార్టికల్చర్ అధికారి సాయిబాబా తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగును చూసిన సెంట్రల్ నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా లో మిగతా రైతులు కూడా మారిన వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వినియో గించుకుని వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ( ఎఫ్ ఏ సీ) ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్డిఓ మొగు లప్ప , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు అధికా రి షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్,డిపివో సుధాకర్ రెడ్డి, తహాసిల్దార్ రామ్ కోటి, గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య, ఉప సర్పంచి ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రానికి చెందిన ఉపేందర్ రెడ్డి ఆదివారం ఉదయం అకాల మరణం చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. చిన్న వయసులో ఉపేందర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులతో సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడి భరోసా కల్పించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



# గోటూర్ గ్రామానికి చెందిన రెజ్లింగ్ క్రీడాకారిణికి బీఎస్పీ అండగా ఉంటుంది:

**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలం, గోటూర్ గ్రామానికి చెందిన రెజ్లింగ్ క్రీడాకారిణి శివరంజనికి కావాల్సి అన్ని రకాల సదుపాయాలు,సహాయ సహకారాలు అందించడానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరపున అండగా ఉంటామని నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఆదివారం గోటూర్ గ్రామ రెజ్లింగ్ క్రీడాకారిణికి శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి బహుజన బిడ్డ శివరంజని జాతీయ స్థాయి రెజ్లింగ్ లో రాణించడం ముఖ్యంగా నారాయణ పేట జిల్లాకు గర్వకారణం అన్నారు.ఇలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తక్షణమే అన్ని రకాలుగా వసతులు కల్పించి ప్రోత్సాహించాల్సిందని,ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాలు కనీస బరోసా కల్పించకపోవడం దారుణమన్నారు. బహుజన సమాజం నుండి అత్యున్నత స్థాయికి పేదింటి బిడ్డలు ఎదిగితే ఎందుకు ప్రభుత్వం స్పందచదన్నారు. శివరంజనికి అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు



కావలసిన అన్ని రకాల సహాయ ,సహకారాలు అందించి ప్రత్యేక కోచ్ ను ఏర్పాట్లు చేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తిరుపతయ్య,శ్రీనివాస్,అజయ్ కుమార్,మోహన్,మరియు గ్రామస్థులు, బాల్ రెడ్డి,రవి,కథలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ను 25 శాతానికి పెంచాలి
### - మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్




**పాలమూరు సూర్య న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ ను 25 శాతానికి పెంచాలని మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం నిరసన తెలిపారు. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి పిలిపు మేరకు ప్రతి నెల మొదటి వారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమం చేపట్టామన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ను 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో జిల్లా నాయుకులు పులిజాల విజయకుమార్, కామరాం మహేష్, ఏపూరి విష్ణువర్ధన్, కొమ్ము విజయ్ కుమార్, బొర్రా నరేందర్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన స్నేహితులు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్ ఎస్ సి 1990 బ్యాచ్ లో విద్యాభ్యాసం చేసిన స్నేహితులు సర్పంచులుగా గెలుపొందడంతో తోటి స్నేహితులు ఘనంగా సన్మానించడం జరిగింది చిన్నచింతకుంట మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన భీమన్న గౌడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందారు కౌకుంట్ల మండలంలో ని దాసరిపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడు ఆంజనేయరెడ్డి భార్య రాంపురం నర్సింగమ్మ సర్పంచులుగా గెలుపొందడంతో స్నేహితులు ఆదివారం దాసరి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో తోటి స్నేహితులు సర్పంచులుగా విజయం సాధించడం గర్వకారణం అని వారు తెలిపారు ప్రజాసేవలో నిబద్ధతతో గ్రామాలకు పని చేస్తూ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్నేహితులు సి ప్రేమ్ కుమార్ సి వేణుగోపాల్ కే రమేష్ జ్ఞానేశ్వర్ శెట్టి శంషోద్దీన్ బండారి బాబు తిరుపతయ్య వన్నెలన్న కమలాకర్ మధుసూదన్ రామచంద్రయ్య మౌలాలి యాసీన్ హనీఫ్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల గ్రామ  ఉప సర్పంచ్ బీఆర్ఎస్ లో చేరిక



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన నూతన ఉప సర్పంచు సాయి సాగర్ ఆదివారం అన్నసాగర్ లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి  సమక్షంలో అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో  బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా వేసి  పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో  బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షుడు బొక్కలపల్లి తిరుపతి రెడ్డి , మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, కందూర్ రమేష్, అడ్డాకుల గ్రామ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, జహంగీర్ గోరి, జెసిబి శ్రీను, జెసిబి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకొత్తపల్లి సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్ కు ఘన సన్మానం.
### అభివృద్ధికి అండగా నిలుస్తామన్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చిన్నకొత్తపల్లి గ్రామానికి నూతనంగా సర్పంచిగా ఎన్నికైన క్విట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ యాదవ్ సతీమణి తోకల రాజేశ్వరిని ఆదివారం మాజీ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ తోకల రాజేశ్వరి మాట్లాడుతూ తనకు ఈ గౌరవాన్ని అందించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారం, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారం, అలాగే డాక్టర్ ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంతో చిన్నకొత్తపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధిపై ప్రజల్లో ఆశలు పెరిగాయని, సమిష్టి కృషితో చిన్నకొత్తపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని నాయకులు పేర్కొన్నారు.

## ప్రకృతిలో యోగ సాధన  సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం. - వక్తల పిలుపు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** యోగ సాధన ద్వారా వృత్తి జీవితంలో ఏర్పడే ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, యోగా వల్ల మానసిక–శారీరక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. యోగాన్ని ప్రతి ఒక  దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 6 గంటలకు, నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారె డ్డిపల్లి చెరువు గట్టు వద్ద, పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో, యోగ గురువు సురేష్ మార్గదర్శకత్వంలో ప్రకృతి ఒడిలో యోగ సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది యోగాభ్యాసకులు, దామర గిద్ద నుండి విద్యార్థులు ఉపాధ్యాయులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ నల్లపు లింగయ్య,జిల్లా వైద్య అధికారి  జయచంద్ర మోహన్, బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయా మాలు నిర్వహించగా, నిత్య యోగాభ్యాసం వల్ల శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంత త లభిస్తుందని యోగ గురువు సురేష్ వివరించారు. ప్రతిరోజూ యోగాన్ని జీవితం లో భాగం చేసుకోవడం ద్వారా అనేక రకాల రోగాల నుండి దూరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు.డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లా డుతూప్రస్తుత పోటీ ప్రపం చంలో ఉద్యోగ ఒత్తిడి ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపు తుందని, అలాంటి పరిస్థి తుల్లో యోగ సాధన మానసి క స్థైర్యాన్ని పెంపొందిస్తుందని డిఎస్పీ తెలిపారు. యోగా ద్వారా క్రమశిక్షణ, సహనం పెరుగుతాయని, ముఖ్యంగా యువత యోగాన్ని అలవా టు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ సాధన ఎంతో



అవసరమని ఆయన పేర్కొన్నారు. డిఎం హెచ్ఓ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ యోగం ఒక సంపూర్ణ ఆరోగ్య విధానమని, ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా జీవన శైలిగా మారాలని డిఎం హెచ్ఓ తెలిపారు. నిత్య యోగాభ్యాసం వల్ల రక్తపోటు, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులనునియంత్రించవచ్చని, శరీరంతో పాటు మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుంద ని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీజేపీ సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ మాట్లాడుతూ.ప్రకృతి మధ్య నిర్వహించిన యోగ సాధన కార్యక్రమం ఎంతో ఆహ్లాదక రంగా ఉందని తెలిపారు. భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన గొప్ప సంపద యోగ మని, దీనిని ప్రతి ఒక్కరూ గర్వంగా స్వీకరించాలని ఆయన కోరారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహా, రాజు లహోటి, క్యాతన్ రఘు, అశోక్, వెంకటేష్, యశ్వంత్, సుదర్శన్, బాలాజీ, మల్లికర్జున్, నర్సింహులు,  ఆర్మూడు రిజర్వు పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ ఎంబీబీఎస్ చదువుకు అండగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి.



**పెద్దకొత్తపల్లి / కొల్లాపూర్. సూర్య న్యూస్:** కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండలం జెట్‌ప్రోలు గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రహర్ష చదువుకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అండగా నిలిచారు. నారాయణపేట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న ప్రహర్ష రెండో సంవత్సరం ఫీజుగా తన వీజీ= చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.75,000 ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో సోషల్ మీడియాలో వచ్చిన విన్నపాన్ని గుర్తించిన ఆయన, చదువు పూర్తి అయ్యే వరకు మిగిలిన రెండు సంవత్సరాల ఫీజును కూడా తన ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సహాయంపై ప్రహర్ష తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ కుమార్తె భవిష్యత్తుకు బాట వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం భారత రాష్ట్ర సమితి నాయకుల సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి. - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధశీ పర్వతాలు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధశీ పర్వతాలు తెలిపారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు హాజరై మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో మునిసిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరపున పోరాడే వారిని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డబ్బు మద్యానికి ఓటును అమ్ముకోవద్దని నిజాయితీగా ప్రజలకు సేవ చేసే వారిని ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు, చెన్నయ్య, బాలస్వామి, లక్ పతి ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
### - టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ కు అసోసియేషన్ వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం వీడాలని, వెంటనే పరిష్కరించేలా చూడాలని  కోరుతూ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బీచుపల్లి, అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద్ బాబు నరసింహ లతో కలిసి శనివారం హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన పిఎన్సి సమావేశాల్లో  అంగీకరించిన సమస్యలను నేటికీ పరిష్కరించకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర  అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కన్సీకెన్షియల్ సీనియార్టీ పై కోర్టు కేసుల్లో కావాలని జాతకం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన పదోన్నతులు కల్పించాలని ఆర్టిజన్లపై వివక్షపూరిత చర్యలు, సస్పెండ్లను విరమించుకోవాలని, మహబూబ్నగర్ చీఫ్ ఇంజనీర్ జోన్ ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ అత్యవసర బదిలీల ను పరిష్కారం చేయాలని, 2004 ముందు నియామకులకి జిపిఎఫ్ వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఈనెల 7న మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కార్పొరేట్ కార్యాలయం వద్ద భారీ నిరసన చేపడుతామని సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మహేష్, రఘునాథ్, రవీంద్రనాథ్, శ్రీకాంత్,రమణయ్య, కవితా రాణి, రాజేంద్రప్రసాద్, రామ్ చందర్, మంజుల,విజిత, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సర్పంచ్ కు ఘనంగా సన్మానం



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల అమ్మాయి పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్ ను జై గౌడ్ ఉద్యమం కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు సూరగౌని వెంకస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జై గౌడ్ ఉద్యమ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుంట్రాతి నారాయణ గౌడ్,జిల్లా అధ్యక్షుడు తమటం వెంకటస్వామి గౌడ్,జై గౌడ్ ఉద్యమ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ శశికళ గౌడ్, రాష్ట్ర కార్యదర్శిలు దగడల సుదర్శన్ గౌడ్,వేముల లచ్చ గౌడ్,, సోమ భాస్కర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమ కొల్లాపూర్ తాలూక జై గౌడ్ ఉద్యమ నేతలు గుర్రం వరలక్ష్మ, వెంకటస్వామి గౌడ్, ఆల్వాల వెంకటస్వామి గౌడ్,వెల్లగొండ గ్రామ మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీ మహదేవన్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్,గుంట్రాతి సత్యం గౌడ్ మరియు అమ్మాయి పల్లి గ్రామ గౌడ బంధువులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, అదే విధంగా గౌడ వార్డు మెంబర్లను సన్మానించడం జరిగింది.

## కంచిరావుపల్లి గ్రామంలోఉచిత హెల్త్ క్యాంపు విజయవంతం. సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి



గ్రామంలో పెబ్బేరు పట్టణంలోని జననీ హాస్పిటల్ డాక్టర్ జయచంద్రా రెడ్డి, ప్రియాంక రెడ్డి బృందం వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూౌ అన్ని వర్గాల ప్రజలు ఈ హెల్త్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల క్షమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి ద్వారా నిర్వహించిన హెల్త్ క్యాంపులో స్త్రీలు చిన్నపిల్లలు కలిపి 150మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనని హాస్పిటల్ వైద్యులు జై చంద్ర రెడ్డి ప్రియాంక రెడ్డి లకు సర్పంచ్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి వార్డు సభ్యులతో కలిసి సన్మానం చేశారు.

## మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీలో చెన్నప్ప కు చోటు



**మద్దూరు సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని లక్ష్మి బ్లాంకెట్ లో నూతన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచినా సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానించడం జరిగింది అలాగే మున్నూరు కాపు జిల్లా కొత్త నాయకత్వాన్ని కొత్తగా ఎన్నుకోవడం జరిగింది కొత్తపల్లి మండలం,లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మున్నూరు చెన్నప్పను జిల్లా నాయకుని గా కమిటీలో నియమించడం జరిగింది అలాగే మున్నూరు శ్రీనివాస్ జిల్లా కమిటీ మెంబర్ గా. కొత్తపల్లి మండలం ,మున్నూరు కాపు మండలఅధ్యక్షునిగా మున్నూరు కేశవులు ని ఎన్నుకోవడం జరిగింది.

## శివనం పల్లి సర్పంచును సన్మానించిన చిన్ననాటి స్నేహితులు



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటికల మండల పరిధిలోని శివనంపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ శారద దంపతులను ఆదివారం నాడు చిన్ననాటి స్నేహితులు అంతరాములు వారి స్నేహితులు కలిసి సన్మానం చేశారు. టెన్త్ క్లాస్ మెంట్స్ పూర్వ విద్యార్థులు కలుసుకొని శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## వనపర్తి మున్సిపాలిటీ బీజేపీ ఎలక్షన్ కన్వీనర్గా రాకాసి లోకనాథ్ రెడ్డి, కో-కన్వీనర్గా శ్రీశైలం, బచ్చు రాములు నియామకం



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీ ఎలక్షన్ కన్వీనర్గా రాకాసి లోకనాథ్ రెడ్డి,కో-కన్వీనర్గా శ్రీశైలం, బచ్చు రాములు నియమితులైనట్లు అధికారికంగా ప్రకటించారు.రాకాసి లోకనాథ్ రెడ్డి స్వగృహం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన ప్రకారం వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, ఇంటింటి ప్రచారం, యువత–మహిళల భాగస్వామ్యం పెంచడంపై ప్రత్యేకంగా చర్చించారు.వనపర్తి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా సమిష్టిగాలి పనిచేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షణ భారతదేశ ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న వి. జ్యోతిర్మయి



**వనపర్తి, సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా జగత్ పల్లి స్కూల్ వి. జ్యోతిర్మయికి దక్షణ భారతదేశం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వరంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు కార్యక్రమంలో జగత్ పల్లి స్కూల్ ఉపాధ్యాయురాలు వి. జ్యోతిర్మయి పెద్దగూడెం స్కూల్ అసిస్టెంట్ రాధిక ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు అందుకున్నారు.వారిని విజయవాడలో ఘనంగా సన్మానించారు.అవార్డు అందుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు రావడం గౌరవంగా ఉందని రాబోయే రోజుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం మా వంతు సహకారాలు అన్నిటిని పెట్టి కృషి చేస్తామని అన్నారు.జగత్ పల్లి స్కూల్ కి దక్షణ భారతదేశ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సెలెక్ట్ అవడంతో చాలా సంతోషంగా ఉందని తోటి ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నందు నామాజీ కి ఎస్ ఎస్ కే సమాజ్ మహిళల ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది గా నియమితులైన నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,ఎస్ ఎస్ కే సమాజ్ సి ఎం సి సభ్యుడు నందు నామాజీ ని ఆదివారం ఎస్ ఎస్ కే సమాజ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం తుల్జాబాయి,జ్యోతి తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.వారు ఈ సందర్బంగా మాట్లాడుతు ఎస్ ఎస్ కే సమాజం నుంచి నందు నామాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది గా ఎదగడం తమకు గర్వంగా ఉందని అన్నారు.

## లలితమ్మ సేవలు మరువలేనివి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటీ తొలి మహిళా ,బిజెపి మొదటి చైర్మన్ లలితా నాగురావు నామాజీ పట్టణ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ అన్నారుఆదివారం లలితమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ పట్టణానికి తొలి మహిళా బిజెపి చైర్మన్ ఆమె పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు నేటికీ కనబడుతున్నాయి అని అన్నారు.ఆమె హయాంలో వీధి వీధికి అంతర్గత శాబాధ్ ఫ్లోరింగ్ రోడ్లు,మహిళకు కమ్యూనిటీ హాళ్లు,కుట్టు మిషన్ కేంద్రాలు,కమ్యూనిటీ మరుగు దొడ్లు,అప్పట్లోనే పట్టణంలో విధి విధికి బోర్లు వేసి రోజు రెండు పూటలా తాగు నీరు అందించారని అన్నారు.లలితమ్మ సేవలు పట్టణ ప్రగతికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు.

## ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులైన రిపోర్టర్లను ప్రెస్ మిత్రులు సన్మానం



**పెబ్బేరు. సూర్య న్యూస్:** గత నెలలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులైన రిపోర్టర్లను పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.రంగాపురం గ్రామానికి చెందిన నందీశ్వర్ వార్డు మెంబర్ గా గెలిచి ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అదే గ్రామానికి చెందిన మిద్దె రాములు వార్డు మెంబర్,గా గెలిచారు.అదేవిధంగా కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు వార్డు మెంబరుగా గెలిచి ఉప సర్పంచుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో పెబ్బేరు జర్నలిస్టులు అందరూ కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ మాట్లాడుతూ... ఒక విలేఖరిగా గుర్తింపు పొంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనందున వారికి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఇకనుంచి మీరు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు కాబట్టి జర్నలిస్టు వృత్తికి రాజీనామా చేసి ప్రజాసేవకు అంకితం కావాలని తెలిపారు.గెలిచిన ప్రజాప్రతినిధులు కూడా స్వచ్ఛందంగా తమ జర్నలిస్టు వృత్తికి రాజీనామా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి. సూర్యవంశం పరుశరాముడు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, అబ్దుల్ హేస్సేన్, సభ్యులు బాలరాజు, రాజేంద్రప్రసాద్, విజయ్, మందడి చిరంజీవి, అతీక్ పాషా, మన్నెం, రాంబాబు, సి. రమేష్, బి.రమేష్, విజయ్ కుమార్, బాషా, తరుణ్, మహేష్, ప్రకాష్, నాగరాజు, గోపాలకృష్ణ, రామకృష్ణ, బీసన్న, కుమార్, రవి, ఎల్లస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు తొలగింపు అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ





**లింగాల,సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపు పనులను చేపట్టినట్లు అప్పాయి పల్లి సర్పంచ్ విజయ కృష్ణ తెలిపారు. ఆదివారం మూల మైసమ్మ వద్ద పూజలను నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల తరచుగా వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాకపోకలకు చాలా ఇబ్బంది గా మారిందని వాహనదారులకు ఇబ్బందిగా మారిందని, ముఖ్యంగా మూలమలుపుల వద్ద పిచ్చి మొక్కలు రోజురోజుకుపెరుగుతూ రోడ్డుపైకి రావడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చినట్లు వెల్లడించారు. అప్పాయిపల్లి నుండి అంబగిరి కి అదేవిధంగా అప్పాయిపల్లి నుండి లింగాలకు వెళ్లే ప్రధాన రహదారుల ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి రైతుల, ప్రయాణికుల, వాహనదారుల ఇబ్బందులను తొలగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న పిచ్చి మొక్కలను, పెంట కుప్పలను, పారిశు ధ్య పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు పనులను సర్పంచ్ చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డ్ సభ్యులు భోజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగిలి నిరంజన్ చంద్రయ్య, శ్యాంసుందర్, యశ్వంత్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ టోర్నీ లో పియు జట్టు విజేతగా నిలవాలి-వీసీ

**పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం సూర్య న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ ఈస్ట్ జోన్ ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ ఫుట్బాల్ పురుషుల టీం వాక్సిన్ యూనివర్సిటీ హైదరాబాద్ తెలంగాణ లో నిర్వహించేటటువంటి పోటీలు నేటి నుండి 12 వరకు జరిగే పోటీల్లో పాలమూరు యూనివర్సిటీ ఫుట్బాల్ పురుషుల టీం పాల్గొంటుందని పీయూ పీడీ వై శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు"కు ఎంపికైన క్రీడాకారులకు పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ క్రీడాకారులకు క్రీడా దుస్తులతో పాటు ట్రాక్ షూట్ ను ప్రత్యేకంగా అందించి వారిని అభినందించారు. పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు తమ యొక్క ప్రతిభను కనబరిచి పోటీల్లో విజేతలుగా నిలవాలని రాబోవు రోజుల్లో పాలమూరు యూనివర్సిటీలో మంచి క్రీడా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ,క్రీడల్లో ప్రత్యేకమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని తద్వారా క్రీడలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ వై శ్రీనివాసులు మరియు ఫుట్బాల్ ఎన్ ఐ ఎస్ కోచ్ లు జె వెంకట రాములు ,నికేష్ లతోపాటు ఎంపికైన క్రీడాకారులు ఉన్నారు.




## విద్యుత్ లైన్ కింద కంపచెట్ల తొలగింపు సర్పంచ్ బిరుదు మల్లేశ్వరి రఘు కుమార్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని గౌరారం గ్రామంలో విద్యుత్ లైన్ కింద ఆటంకంగా మారిన కంపచర్ల తొలగింపు చేపట్టారు, సర్పంచి బిరుదు మల్లీశ్వరి రఘు కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గౌరారం గేటు నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు దాదాపు కిలోమీటర్ దూరం విద్యుత్ లైన్ కింద దట్టంగా పెరిగిన కంపచెట్లు ఇతర చెట్లను జెసిబి అంతరంతో తొలగించారు, ప్రధాన రహదారి వెంట ఊరిలోకి వెళ్లే ప్రజలకు వీధిలైట్లు ఉన్నా, కంపచెట్ల కారణంగా అంధకారం నెలకొనడంతో సర్పంచి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని వడ్డెవాడకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వడ్డే ఆనంద్ మాతృమూర్తి గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి ఆదివారం వారి నివాసం వద్దకు వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాసయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, యూత్ అధ్యక్షుడు మిద్దె రాజు, యాప చెట్టు లాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్





**అచ్చంపేట సూర్య న్యూస్ :** టీపీసీసీ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, రంగాపూర్ దర్గా కమిటీ చైర్మన్ రఫీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , కోఆప్షన్ మెంబర్ ఖాదర్, అచ్చంపేట పట్టణ ఎస్సై సద్దాం, కౌన్సిలర్ అప్పా శివ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిఏ షోయబ్, మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏళ్ల నిర్లక్ష్యానికి చెక్ బీసీ కాలనీకి ఊరట కల్పించిన నూతన సర్పంచ్. కాకం రమేష్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** గ్రామ పాలనలో ప్రజా సమస్యలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామనే అంశానికి బీసీ కాలనీ ఉదాహరణగా నిలుస్తోంది. గత రెండు, మూడు సంవత్సరాలుగా బీసీ కాలనీలో భాస్కర్ ఇంటి సమీపంలో ఉన్న పైప్‌లైన్ లీకేజీ సమస్య కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. తాగునీరు వృథా అవుతుండటంతో పాటు రోడ్లపై నీరు నిలిచిపోవడం, పరిసరాలు మురికి కావడం వంటి సమస్యలు ప్రజలను వేధించాయి. ఈ సమస్యపై కాలనీ వాసులు పలుమార్లు అప్పటి పాలకులకు తెలియజేసినా, సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. మా సమస్యను పట్టించుకునే వారు లేరా?అనే భావన కాలనీ వాసుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కాక రమేష్ గారు ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని ముందుకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించే క్రమంలో బీసీ కాలనీ పైప్‌లైన్ లీకేజీ సమస్యను గమనించారు. కాలనీ ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న సర్పంచ్ కాకం రమేష్ సంబంధిత అధికారులను, సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి మరమ్మత్తు పనులు ప్రారంభింపజేశారు. ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యకు తక్షణ చర్యలు తీసుకోవడంతో కాలనీ వాసుల్లో కొత్త ఆశ చిగురించింది. నీటి వృథా నిలిచిపోవడంతో పాటు కాలనీ పరిసరాలు శుభ్రంగా మారుతున్నాయి. ప్రజల కష్టాలు తగ్గుతున్నాయనే భావనతో బీసీ కాలనీ వాసులు సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాక రమేష్ గారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి అంటే పెద్ద పనులే కాదు ప్రజల రోజువారీ జీవితాన్ని ఇబ్బంది పెట్టే చిన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపడమే నిజమైన పాలన. ప్రతి కాలనీ సమస్యను గుర్తించి పరిష్కరించడమే నా లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ, నిర్లక్ష్యానికి తావులేకుండా పని చేస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ ఘటన మరోసారి రుజువు చేస్తోంది.



## మిత్రుడు భరత్ కుటుంబనికి 1,06,500/- ఆర్థిక సహాయం



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం వైశాగా పురం గ్రామంలో రాఘవేంద్ర విద్యా నిలయం లో 2011- 2012 టెన్త్ బ్యాచ్ మెంట్ పి.భరత్ ట్రాక్టర్ ప్రమాదంలో మరణించారు. తోటి మిత్రులు ఆ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చి ఒక లక్ష ఆరు వెయ్యిల అయిదు వందల రూపాయలు. భరత్ భార్యా శిరీష పిల్లలకు డబ్బులు అందజేశారు. వారి తోటి మిత్రుడు ఇంత చిన్నతనంలో చనిపోవడం బాధాకరంగా ఉందని వారి స్నేహితులు బాధపడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో జక్కుల రాఘవేందర్ కుర్వ కేశవులు వెంకటేష్ మహేష్ భాస్కర్ చెన్నరాయుడు కురుమూర్తి రాము గణేష్ శివ సత్తి ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757